W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

29-1-2026






04

## మురికి కాల్వల సమస్యలకు పరిష్కారం

ఖమ్మం నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం కొరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం 21 వ డివిజన్ లో రూ. 545.60 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.


06

# వ్యూహ ప్రతివ్యూహాల్లో ప్రధాన పార్టీలు

**సమావేశాలతో నాయకులు బిజీ బిజీ** | **ప్రజాదరణ ఉన్న వారిపై గురి**



కొత్తగూడెంకు తొలిసారి కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్నడంతో మొదటిసారే పీఠం అధిరోహించి చరి త్రలో నిలిచిపోవాలనే లక్ష్యంతో మూడు ప్రధాన రాజకీయ పార్టీలు ఎత్తులకు పైఎత్తుల తో ముందుకు సాగుతున్నాయి. అధికార కాంగ్రెస్లో కార్పొరేటర్ పదవులకు ఆశావహులు అధిక సంఖ్యలో పోటీపడుతు న్నారు. టికెట్ కోసం ఎవరికి వారు పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధిక స్థానాలను కాంగ్రెస్ మద్దతుదారులు గెలుచుకున్న ప్పటికీ బీఆర్ఎస్ సత్తాచాటడంతో గులాబీ శ్రేణుల్లోనూ ఉత్సాహం నెలకొంది.

ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడం సమయం అతి తక్కువగా ఉండడంతో భద్రాద్రి జిల్లా కేంద్రంలో ప్రధాన రాజకీయ పార్టీలు వ్యూహ ప్రతివ్యూహాల్లో లీనమయ్యాయి. ఇది ఇలా ఉంటే ఇల్లందు అశ్వరావుపేట చైర్మన్లు కైవసం చేసుకునేందుకు ప్రముఖ నాయకులు ఆచూతూచి అడుగు వేస్తూ కార్యాచరణకు సిద్ధమయ్యారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు అభ్యర్థుల ఎంపికపై మల్లగుల్లాలు పడుతున్నాయి. రిజర్వేషన్ల ఆధారంగా వార్డుల వారీగా అభ్యర్థుల ఎంపికకు ప్రాథమిక కసరత్తుకు శ్రీకారం చుట్టాయి.

## భద్రాచలంలో గంజాయి పట్టివేత

ఒరిస్సా మల్కాన్గిరి జిల్లా నుంచి కేరళకు కారులో అక్రమంగా తరలిస్తున్నటువంటి గంజాయిని బుధవారం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది పట్టుకున్నారు. గంజాయి ముఠా నుండి 50.4 కేజీల గంజాయితో పాటు 17 వేల రూపాయల నగదును కూడా స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ తిరుపతి ఆధ్వర్యంలో ఎస్సై హరిరావు సిబ్బంది కలిసి భద్రాచలం నెల్లిపాక రోడ్డులో తనిఖీలు చేపట్టడంతో గంజాయి గుట్టు రట్టయింది. గంజాయిని తరలిస్తున్న అక్షయ్ సురేష్ , కుంజుమాన్ సురేంద్రన్ మినిమోల్, అనంత కృష్ణన్ నాను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.



05

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జైత్రయాత్ర కొనసాగించాలి

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ అధ్యక్షతన 5 మున్సిపాలిటీల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు..ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయాలనే లక్ష్యంతోనే సమావేశాన్ని నిర్వహించామని తెలిపారు.


05



# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**రాజేంద్రనగర్ మహా:** మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మి గూడా వాంబే కాలనీ లో అభివృద్ధి పనులో భాగంగా పలు బ్లాక్ మధ్య లో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్డు పనులను రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, జిహెచ్ఎంసి అధికారులు పార్టీ నాయకులతో కలిసి పనులను పర్యవేక్షించారు. పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. భూగర్భ డ్రైనేజ్ పనుల గురించి అధికారులతో చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన పనులను పూర్తి చేసి డివిజన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, ప్రసాద్, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్బి అదికారులు, జనార్ధన్, సచిన్ షిండే, పూజ, లలిత గౌడ్, కిరణ్, రాధమ్మ, యూత్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక వికాసానికి దోహదం చేస్తాయి



**తల్లాడ, మహా:** తల్లాడ మండలం అంబేద్కర్ నగర్ లోని డాన్ బాస్కో స్కూల్ ఆవరణలో తల్లాడ మండల స్థాయి సియం కప్ క్రీడా పోటీలు ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లాడ ఎంపీడీవో ఏ శ్రీధర్ రాజు మాట్లాడుతూ క్రీడలు మానసిక, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయి అని అన్నారు. క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. తహశీల్దార్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఇటువంటి టోర్నమెంట్లు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైని ఎస్సై, యంఈఓ, ఎంపీఓ, డాన్ బాస్కో స్కూల్ ప్రిన్సిపాల్, అంబేద్కర్ నగర్ సర్పంచ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ నామినేషన్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు



**అశ్వారావుపేట, మహా:** అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తుగా భద్రతా చర్యలు చేపట్టినట్లు అశ్వారావుపేట పోలీసులు తెలిపారు. నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కావడంతో, నామినేషన్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో పోలీసు సిబ్బందిని భారీగా మోహరించారు. అభ్యర్థులు, వారి మద్దతుదారులు, సాధారణ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా నామినేషన్ ప్రక్రియ సాఫీగా సాగేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు తావు లేకుండా, గుంపులుగా చేరడం, నినాదాలు, ర్యాలీలపై నిఘా పెంచినట్లు సమాచారం. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసు యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉందని అధికారులు స్పష్టం చేశారు.

# కాయ్ రాజా కాయ్!

- నామినేషన్లకి ముందే బెట్టింగుల హడావుడి.. అశ్వారావుపేట రాజకీయాల్లో హీట్
- కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎన్ని వార్డులు గెలుస్తాయన్నదానిపై చాప కింద నీరులా బెట్టింగులు
- టికెట్ దక్కలేదన్న అసంతృప్తితో కొన్ని చోట్ల రెబల్ అభ్యర్థుల సిద్ధత
- నామినేషన్ల ప్రారంభంతో రాజకీయ లెక్కలు మరింత వేడెక్కిన పరిస్థితి




**అశ్వారావుపేట, మహా :** అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియ అధికారికంగా ప్రకటించాక పట్టణ రాజకీయాలు వేడెక్కాయి. నామినేషన్ల స్వీకరణ పూర్తికాకముందే ఎన్నికల ఫలితాలపై బెట్టింగుల మాటలు బహిరంగంగానే చర్చకు వస్తున్నాయి. మొత్తం 22 వార్డులకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ ఎన్ని వార్డులు కైవసం చేసుకుంటుందో అంటూ ఒక వర్గం లెక్కలు వేస్తుంటే, మరోవైపు బిఆర్ఎస్ ఎన్ని వార్డులు దక్కించుకుంటుందో అన్న అంశంపై మరో వర్గం బెట్టింగులకు దిగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎవరి అంచనాలు వాళ్లవి అన్నట్టుగా పట్టణ రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చలు సాగుతున్నాయి. ఇదిలా ఉండగా, ఆశించిన వార్డులో, ఆశించిన పార్టీ నుంచి టికెట్ దక్కలేదన్న భావనతో కొంతమంది స్థానిక నాయకులు రెబల్ అభ్యర్థులుగా బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా గెలుపు అవకాశాలు ఉన్న వార్డుల్లో ఈ రెబల్ రాజకీయాలు ప్రధాన పార్టీల వ్యూహాలకు సవాలుగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొత్తం 16,850 మంది ఓటర్లు, అందులో మహిళా ఓటర్లే ఆధిక్యం ఉండటంతో ఈ ఎన్నికలు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. నామినేషన్ల ఘట్టం ముగిసేలోపు రాజకీయ సమీకరణలు ఎటు మలుపు తిరుగుతాయన్నది ఆసక్తికరంగా మారింది.

## రెబల్స్ ఎఫెక్ట్ పార్టీలకు సవాలే

టికెట్ ఆశించి నిరాశ చెందిన నాయకులు రెబల్ గా బరిలోకి దిగితే ఓటింగ్ సమీకరణలు మారే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ఇది ప్రధాన పార్టీలకు నష్టం చేసే అంశంగా మారుతుందా లేక చివరి నిమిషంలో సర్దుబాట్లు జరుగుతాయా అన్నది వేచి చూడాల్సిన పరిస్థితి.

## బెట్టింగుల మాటలతో రాజకీయ వాతావరణం వేడి

నామినేషన్ ప్రక్రియ పూర్తికాకముందే ఎవరి గెలుపు ఖాయం, ఎవరి ఓటమి ఖాయం అంటూ జరుగుతున్న చర్చలు రాజకీయ ఉష్ణోగ్రతను పెంచుతున్నాయి. పట్టణంలోని కేఫేలు, బజార్లు, రాజకీయ సమావేశాల్లో ఇదే అంశం ప్రధాన చర్చగా మారింది.

03
FOLLOW: @ANNTELUGU
29-1-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు




# సిపిఐలోకి వలసల జోరు

- ఎర్రజెండా నీడకు 34వ డివిజన్ కరకవాగు వాసులు
- భట్టు విజయను భారీ మెజారిటీతో గెలిపించాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** కార్పొరేషన్ ఎన్నికల నగారా మోగడంతో నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో పాల్వంచ పట్టణ పరిధిలోని కరకవాగు 34వ డివిజన్?కు చెందిన సుమారు 50 కుటుంబాల వారు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సమక్షంలో బుధవారం ఆ పార్టీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే కూనంనేని ఎర్ర కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. సిపిఐ నాయకులు జక్కా వెంకటేశ్వర్లు, బోడ భీమా నాయక్ సమన్వయంతో ఈ భారీ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 34వ డివిజన్ నుండి సిపిఐ అభ్యర్థిగా బరిలో ఉన్న భట్టు విజయను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే ఎర్రజెండానే మనందరికీ అండగా ఉంటుందని నూతనంగా పార్టీలో చేరిన వారికి దిశానిర్దేశం చేశారు. పార్టీలో చేరిన వారిలో భట్టు విజయ, భట్టు హరి, అజమీర భీమా, సీతారాం, వీరన్న, మధు, కృష్ణ, ఫజిల్, సక్రి, నీల తదితరులు ఉన్నారు.రతదేశానికి పెరుగుతున్న సత్సంబంధాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. భవిష్యత్తులో విద్యార్థుల నైపుణ్యాలు, సృజనాత్మకతను వెలికితీసేలా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడినందుకు కళాశాల సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు

**ఖమ్మం,మహా :** ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ వివిధ విభాగాల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పి.హెచ్.సి. లలో పని చేసే ప్రతి సిబ్బంది అటెండెన్స్ ను పర్యవేక్షించాలని, అనుమతిలేని సెలవులు, గైర్హాజరుపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏఎన్సి రిజిస్ట్రేషన్ వంద శాతం జరగాలన్నారు. 4 సార్లు పరీక్షలు జరిగివుండాలని తెలిపారు.ప్రతి వైద్యాధికారి తన పరిధిలోని ఆశా కార్యకర్తలతో రెగ్యులర్ గా సమావేశాలు పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రయివేటు ఆసుపత్రుల్లో ఆపరేషన్లు ఎక్కువగా జరుగుతున్నాయని, ప్రతి కేసును పరిశీలించి, అవసరంలేని ఆపరేషన్లు నిరోధించాలన్నారు.గర్భిణీ లకు చికిత్స అందించడంలో నిర్లక్ష్యం వహించిన ప్రైవేట్ ఆసుపత్రులపై కూడా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఆశా కార్యకర్తలు రెగ్యులర్ గా తమ పరిధిలో ఇంటింటి సర్వే చేస్తూ గర్భిణి మహిళల వంద శాతం ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ



ఆసుపత్రుల దగ్గర ఉన్న వసతులు ప్రైవేటు ఆసుపత్రులలో లేవని దీనిపై అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వీలైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, సి సెక్షన్ డెలివరీలను నివారించాలని అన్నారు.

## బూర్గంపాడు సీహెచ్‌సీలో సురక్షిత ప్రసవం



**బూర్గంపహాడ్ మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడులోని సామాజిక ఆరోగ్య కేంద్రం సీహెచ్?సీ లో వైద్యులు సమయస్ఫూర్తితో వ్యవహరించి ఒక గిరిజన మహిళకు విజయవంతంగా ప్రసవం చేశారు. వివరాల్లోకి వెళ్తే... ముల్కలపల్లి మండలం, ఉటాచెరువు గ్రామానికి చెందిన మడకం జోగి (భర్త విజయ్) బుధవారం తెల్లవారుజామున పురిటి నొప్పులు అధికం కావడంతో 108 అత్యవసరం అంబులెన్స్ కు ఫోన్ చేశారు వెంటనే స్పందించిన అంబులెన్స్ సిబ్బంది. హుటా హుటిగా అక్కడకు చేరుకున్నారు.సదరు మహిళను వెంటనే.బూర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. పరిస్థితిని గమనించిన డ్యూటీ డాక్టర్ మరియు నర్సింగ్ సిబ్బంది వెనువెంటనే స్పందించి ఆమెకు వైద్యం అందించారు. సురక్షితమైన ప్రసవం అనంతరం ఆమె ఇద్దరు చిన్నారులకు జన్మనిచ్చారు. ప్రస్తుతం తల్లి మరియు ఇద్దరు బిడ్డలు ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. అత్యవసర సమయంలో మెరుగైన వైద్యం అందించి, సురక్షితంగా డెలివరీ చేసిన వైద్య బృందాన్ని బాధితురాలి కుటుంబ సభ్యులు మరియు స్థానికులు అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుందనడానికి ఈ ఘటన నిదర్శనమని హర్షం వ్యక్తం చేశారు.

## విజేతలకు సర్టిఫికెట్ల ప్రదానం



ప్రణవ శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక వీకేడీవీఎస్ రాజు డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వ్యాస రచన పోటీల విజేతలకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థుల్లో రచనాశీలత, సృజనాత్మకతను పెంపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శేషు బాబు, ప్రణవ శ్రీ ఫౌండేషన్ డైరెక్టర్ జి. శ్రీకాంత్ కుమార్, సేవా భారతి ప్రతినిధి టి. గణేష్, నర్రా రాకేష్ పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ డైరెక్టర్ శ్రీకాంత్ కుమార్ మాట్లాడుతూ, దేశంలో మారుతున్న వాణిజ్య విధానాలు, యూరోపియన్ దేశాలతో భారతదేశానికి పెరుగుతున్న సత్సంబంధాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. భవిష్యత్తులో విద్యార్థుల నైపుణ్యాలు, సృజనాత్మకతను వెలికితీసేలా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడినందుకు కళాశాల సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**కారేపల్లి, మహా:** మండల పరిధిలోని పేరుపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల సతీష్ కు 24 వేల రూపాయలు,కారేపల్లికి చెందిన తనకం నవీన్ కు 24 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా మల్లెల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి సిఫారసుతోనే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయం అందినట్లు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల నామినేషన్ పర్వం ప్రారంభం



**అశ్వారావుపేట, మహా :** అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ పర్వం బుధవారం ఉత్సాహంగా ప్రారంభమైంది. నామినేషన్ల స్వీకరణ మొదటి రోజున మొత్తం మూడు నామినేషన్లు దాఖలైనట్లు మున్సిపల్ కమిషనర్ బి. నాగరాజు తెలిపారు. అశ్వారావుపేట మున్సిపల్ కార్యాలయ కేంద్రంలో బిఆర్ఎస్ నుంచి ఒకటి, భారతీయ జనతా పార్టీ నుంచి ఒకటి చొప్పున నామినేషన్లు స్వీకరించినట్లు తెలిపారు. అదేవిధంగా 22వ వార్డుకు సంబంధించి మిషన్ భగీరథ కార్యాలయ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ తరపున మరో నామినేషన్ దాఖలైనట్లు అధికారులు వెల్లడించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా కొనసాగుతోందని, ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని అధికారులు సూచించారు.

# మొదలైన నామినేషన్ల పర్వం



**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల దాఖలు ప్రక్రియ కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అశ్వరావుపేట మున్సిపాలిటీ, ఇల్లందు మున్సిపాలిటీ, కొత్తగూడెం కార్పొరేషన్ ఉండగా వాటిలో 106 వార్డులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అశ్వారావుపేట మున్సిపాలిటీలోని 22 వార్డులకు గాను ఇప్పటివరకు 3 నామినేషన్లు దాఖలయ్యాయని తెలిపారు. వీటిలో భారతీయ జనతా పార్టీ(బీజేపీ)--2, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)--1 నామినేషన్?లు ఉన్నట్లు వెల్లడించారు. ఇల్లందు మున్సిపాలిటీలోని 24 వార్డులకు గాను ఇప్పటివరకు 1 నామినేషన్ దాఖలైందని, ఈ నామినేషన్ బీజేపీ తరఫున నమోదైనట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్లోని 60 వార్డులకు గాను ఇప్పటివరకు 3 నామినేషన్లు దాఖలయ్యాయని, వీటిలో బీఆర్ఎస్--2, స్వతంత్ర అభ్యర్థి--1 నామినేషన్ ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. మొత్తంగా జిల్లాలో ఇప్పటివరకు 7 నామినేషన్లు దాఖలయ్యాయని, వీటిలో బీజేపీ--3, బీఆర్ఎస్--3, స్వతంత్ర అభ్యర్థులు--1 కాగా ఇతర రాజకీయ పార్టీల నుంచి ఇప్పటివరకు ఎటువంటి నామినేషన్లు దాఖలుకాలేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జనవరి 30 సాయంత్రం 5.00 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు నిర్ణీత గడువులోపు అవసరమైన పత్రాలతో నామినేషన్?లు దాఖలు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు.

## సమాచార భావ ప్రసార సాంకేతికతను జోడించండి



**ఖమ్మం,మహా:** పీఎం శ్రీ పాఠశాలల్లో పనిచేసే ప్రధానో పాధ్యా యులు ఉపాధ్యాయులకు ఐసిటి అంశాల పైన రెండు రోజుల శిక్షణా తరగతులు జిల్లా విద్యా శిక్షణ సంస్థ మరియు సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ప్రారంభమైనాయి. ఈ కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్గా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారిచైతన్యజైని,ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ కంటెంట్, పెడగాజి, అసెస్మెంట్ మరియు కమ్యూనికేషన్ అంశాలలో కూడా ఐసిటి వినియోగాన్ని పెంచడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ తద్వారా మెరుగైన అభ్యసన ఫలితాలను సాధించవచ్చుని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ రెండు రోజులలో గూగుల్ అంశాల పైన అనగా గూగుల్ ఫామ్స్, గూగుల్ షీట్లు, గూగుల్ డాక్యుమెంట్లు, గూగుల్ స్లైడ్ లను ఎలా రూపొందించాలి, లివాటిని ఎలా వినియోగించుకోవాలి, వాటి అవసరం ఏమిటి, వాటి ద్వారా పిల్లలకు మెరుగైన బోధన అభ్యసన ప్రక్రియలను ఏ విధంగా జరపవచ్చో తదితర అంశాల పైన ఇంటర్ ఆక్టివ్ గా వివరిస్తూ మరియు వచ్చిన ఉపాధ్యాయులతో అన్ని శిక్షణ అంశాలను సాధన చేయించడం జరుగుతుంది అన్నారు.

## మమత మెడికల్ కళాశాలకు నేత్ర , అవయవ దానం



**ఖమ్మం,మహా:** చింతకాని మండల ఈనాడు రిపోర్టర్ చావా అరుణ్ కుమార్ మామ బొల్లేపల్లి ఆదినారాయణ (85) ఖమ్మం నగరం బురహాన్పురంలో బుధవారం చాతి నొప్పితో మృతి చెందారు. కాగామరణానంతరం కూడా మానవ సేవే మాధవ సేవే లక్ష్యంగా, బొల్లేపల్లి ఆదినారాయణ కుటుంబ సభ్యులు మృతుడు ఆదినారాయణ కళ్లను ఖమ్మం నేత్ర నిధికి దానం చేయడం, అలాగే పార్థివ దేహాన్ని మమతా కళాశాల వైద్య విద్యార్థుల విద్యా ప్రయోజనార్థం అందజేయడం నిజంగా ప్రశంసనీయం, ఆదర్శప్రాయమైన నిర్ణయం. ఈ మహోన్నత సేవ ద్వారా ఇరువురికి (కంటిచూపు) వెలుగు కలిగించడంతో పాటు, మమత వైద్య కళాశాల విద్యార్థులకు విజ్ఞానం అందనుంది.

# మున్సిపల్ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించాలి





**భద్రాద్రి బ్యూరో, మహా:** జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పూర్తిగా పారదర్శకంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించడంలో జోనల్ అధికారులు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్?లోని ఐడిఓసి మీటింగ్ హాల్లో బుధవారం మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్లు, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్?లు, జోనల్ అధికారులు, అకౌంటింగ్ టీమ్?లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి జోన్ పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లపై జోనల్ అధికారులు నేరుగా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల స్థితిగతులు ఎన్నికల సిబ్బంది నియామకం ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేయాలని ఎలాంటి ఉల్లంఘనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు చేపట్టి శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత జోనల్ అధికారులదేనని స్పష్టం చేశారు. పోలింగ్ రోజున ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ఫిర్యాదులు అందిన వెంటనే తక్షణ స్పందన అందించాలని సూచించారు. స్పష్టమైన ఆధారాలు (ఎవిడెన్స్) సేకరించిన అనంతరమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం ఏఐ ఆధారిత నకిలీ వీడియోలు విస్తృతంగా ప్రచారంలో ఉన్నందున అధికారులు అత్యంత అప్రమత్తతతో ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఉల్లంఘనలకు సంబంధించి ఏ అంశానికి ఏ సెక్షన్ కింద కేసు నమోదు చేయాలో పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి శ్రీరామ్ మాట్లాడుతూ మద్యం స్వాధీనం(లిక్కర్ సీజ్యూర్) జరిగిన సందర్భాల్లో తప్పనిసరిగా వాటిని ఎక్సైజ్ శాఖకు అప్పగించాల్సి ఉంటుందని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత ప్రదేశానికి చేరుకుని స్పాట్ వెరిఫికేషన్ నిర్వహించి మొత్తం ప్రక్రియను వీడియో రికార్డింగ్ చేయాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో ఎఫ్ ఎస్ టి బృందాలు ఎస్ ఎస్ టి బృందాలకు మార్గదర్శకత్వం అందించవచ్చని పేర్కొన్నారు. ఫిర్యాదు లేదా ఎఫ్ఐఆర్ను 24 గంటల్లోపు సంబంధిత న్యాయస్థానంలో సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మహిళల హ్యాండ్బ్యాగ్ల తనిఖీని మహిళా అధికారులు మాత్రమే నిర్వహించాలని ఆదేశించారు. జోనల్ అధికారులు అకౌంటింగ్ టీమ్ సభ్యులు తమ తమ విధులు, బాధ్యతలు అనుసరించాల్సిన విధివిధానాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు అడిగిన సందేహాలకు మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయికృష్ణ స్పష్టమైన వివరణ ఇచ్చి నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సుధీర్, రాజశేఖర్, ఎంపీడీవోలు శ్రీనివాస్, సునీల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం





**ఖమ్మం,మహా:** ఖమ్మం నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం కొరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం 21 వ డివిజన్ లో రూ. 545.60 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి రూ. 1250 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో కేంద్ర ప్రభుత్వ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం చేపడతామని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో తాగునీటి సమస్య లేకుండా మరో 250 కోట్లతో తాగునీటి పథకం పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. నగరంలో అన్ని మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధ చర్యలు చెప్పట్టిందని అన్నారు. ఖమ్మం నగరం క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండేలా పౌర సహకారంతో అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. నగరం పచ్చదనంతో, పరిశుభ్రంగా ఉండేలా ప్రతిఒక్కరు తమ వంతు బాధ్యత నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ గూటికి వలసలు



**భద్రాద్రి బ్యూరో, మహా:** మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో వివిధ పార్టీల నుంచి కొందరు ప్రముఖులు కార్యకర్తలు గులాబీ గూటికి చేరుతున్నారు. అంతేకాకుండా మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు చేరిన వారిలో కొందరు దరఖాస్తులు సైతం పెట్టుకున్నారు. ఎన్నికల్లో గెలిచే అవకాశం ఉన్న వారితో స్థానిక జిల్లా కేంద్రంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్వయంగా రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావులు సమావేశాలు నిర్వహిస్తూ వారికి తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుంది. గెలుపే లక్ష్యంగా గులాబీ పార్టీ ప్రధాన నాయకులు వ్యూహాలు రచించడం జరుగుతుంది. గులాబీ పార్టీలో చేరికలలో భాగంగా తాజాగా బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి చెందిన భీమా శ్రీధర్ శ్రీవల్లి దంపతులు కాంగ్రెస్ పార్టీని వీడి రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు సమక్షంలో గులాబి పార్టీలో చేరారు. వీరికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు అజయ్ కుమార్, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మెర రాంమూర్తి తదితరులు ఉన్నారు.

# భద్రాచలంలో గంజాయి పట్టివేత



**భద్రాద్రి బ్యూరో, మహా:** ఒరిస్సా మల్కాన్గిరి జిల్లా నుంచి కేరళకు కారులో అక్రమంగా తరలిస్తున్న టువంటి గంజా యిని బుధవారం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది పట్టుకున్నారు. గంజాయి ముఠా నుండి 50.4 కేజీల గంజాయితో పాటు 17 వేల రూపాయల నగదును కూడా స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ తిరుపతి ఆధ్వర్యంలో ఎస్సై హరిరావు సిబ్బంది కలిసి భద్రాచలం నెల్లిపాక రోడ్డులో తనిఖీలు చేపట్టడంతో గంజాయి గుట్టు రట్టయింది. గంజాయిని తరలిస్తున్న అక్షయ్ సురేష్ , కుంజుమాన్ సురేంద్రన్ మినిమోల్, అనంత కృష్ణన్ నాను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. నిందితుల నుండి గంజాయిని, కారు, 4 సెల్ ఫోన్లను, రూ.17 వేల నగదును సీజ్ చేసినట్టు చెప్పారు. వీటి మొత్తం విలువ 28 లక్షల 70 వేల రూపాయలు ఉంటుందని పట్టుకున్న సామాగ్రిని భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించినట్లుగా పేర్కొన్నారు. ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ యం. ఏ.కరీం, కానిస్టేబుల్స్ సుధీర్, వెంకట్, హనుమంతరావు, వీరబాబు, ఉపేందర్ లు ఉన్నారు. గంజాయిని పట్టుకున్న టీంను తెలంగాణ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం, స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ గణేష్ అభినందించారు. ఏదైనా గంజాయికి సంబంధించిన సమాచారం ఉంటే ఎక్సైజ్ టోల్ ఫ్రీ నెంబర్ 18004 252523కు సమాచారం అందించగ లరని, మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ తిరుపతి తెలిపారు.

# విధేయతకు పట్టం.. సేవకు గుర్తింపు!



**ఖమ్మం/ఏదులాపురం మున్సిపాలిటీ,మహా :** మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో ఏదులాపురంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. నిబద్ధత కలిగిన కార్యకర్తలకు నాయకత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరోసారి నిరూపించారు. ఆయనకు అత్యంత విధేయుడిగా, సేవా కార్యక్రమాల్లో ముందుండే యూత్ కాంగ్రెస్ నాయకుడు ఏనుగు మహేష్ విధేయతకు పట్టం కడుతూ.. 2వ వార్డు నుంచి ఆయన మాతృమూర్తి ఏనుగు స్వరూపను అభ్యర్థిగా రంగంలోకి దింపారు.

## ఆపదలో అండ.. సేవలో ముందు

మహేష్ రాజకీయ ప్రస్థానం నిస్వార్థ సేవతో ముడిపడి ఉంది. కరోనా విపత్కర పరిస్థితుల్లో అన్నార్తుల ఆకలి తీర్చడం నుంచి, మున్నేరు వరద ఉధృతిలో ప్రాణాలకు తెగించి బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం వరకు ఆయన చూపిన చొరవ అద్వితీయం. తన రక్తాన్నే సిరాగా మార్చి తన ఆరాధ్య నాయకుడి చిత్రపటాన్ని గీసిన మహేష్ నిబద్ధత, కార్యకర్తల్లో ప్రత్యేక స్ఫూర్తిని నింపింది.

## ప్రజా సేవయే పరమావధిగా...

వార్డు రిజర్వేషన్ సమీకరణాల నేపథ్యంలో తన మాతృమూర్తిని అభ్యర్థిగా నిలిపిన మహేష్, “ప్రజా సేవయే పరమావధి”గా ముందుకు సాగుతున్నారు. మంత్రి పొంగులేటి మార్గనిర్దేశంలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ చేరవేస్తూ ప్రచారంలో దూసుకెళుతున్నారు. స్థానిక ప్రజల మద్దతు చూస్తుంటే మహేష్ మాతృమూర్తి ఏనుగు స్వరూప విజయం ఖాయమని స్పష్టమవుతోంది.

## జిల్లా పరీక్షా కమిటీ సభ్యురాలిగా ప్రిన్సిపాల్ విజయకుమారి



**కారేపల్లి, మహా:** కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎన్.విజయకుమారి జిల్లా పరీక్షల కమిటీ సభ్యులుగా నియమితులైనారు. ఎన్.విజయకుమారిని జిల్లా ఎగ్జామినేషన్ కమిటీ మెంబర్?గా నియమిస్తూ ఇంటర్ బోర్డు ఉత్తర్వులు విడుదల చేసింది. ఖమ్మం జిల్లాలో డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ కమిటీ మెంబర్ గా ఒక మహిళ నియమితులు కావటం ఇదే ప్రథమం. డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ కమిటీ మెంబర్ గా కారేపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.విజయకుమారి నియమితులు కావటం పట్ల కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌తో పాటు జిల్లాలోని వివిధ అధ్యాపక సంఘాలు, ప్రిన్సిపల్ సంఘం నాయకులు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా పని చేయాలి..



**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ అధ్యక్షతన 5 మున్సిపాలిటీల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు..ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయాలనే లక్ష్యంతోనే సమావేశాన్ని నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్నారని,ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను మాత్రమే కాకుండా,హామీ ఇవ్వని అనేక సంక్షేమ పథకాలను కూడా బ్రహ్మాండంగా అమలు చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ముఖ్యంగా పేదల కోసం సన్నబియ్యం పంపిణీ, మహిళలందరికీ ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం,ఆరోగ్యశ్రీ పథకం కింద పేదవాడికి రూ.10 లక్షల వరకు ఆరోగ్య బీమా,అర్హులైన వారికి రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని తెలిపారు. అదేవిధంగా పేదవాడు ఆత్మగౌరవంతో జీవించేందుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో సొంతింటి కలను నిజం చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు.

## మద్దెల ఆధ్వర్యంలో పోలీస్ అధికారులకు సన్మానం




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** బదిలీపై వెళ్తున్న పోలీసు అధికారులు డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ను, మూడవ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివప్రసాదులను బుధవారం ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తిలో అంకితభావం, దీక్ష దక్షితలు కలిగిన డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ విశిష్ట సేవలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ బాస్ ఎస్పీ రోహిత్ రాజ్, నూతన డిఎస్పీగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆదినారాయణ, నూతనంగా మూడవ టౌన్ సిఐగా బాధ్యతలు చేపట్టిన ఇంద్రసేనారెడ్డి, ఒకటవ టౌన్ సిఐ కరుణాకర్, రెండవ టౌన్ సీఐ ప్రతాప్, లక్ష్మీదేవిపల్లి సిఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు కలగకుండా పనిచేయాలి



**ఖమ్మం, మహా:** మేడారం మహాజాతరకు లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, సమన్వయంతో పనిచేయాలి అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు.కోటి భక్తుల కొంగు బంగారం, తెలంగాణ కుంభమేళా, శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం జాతరలో అత్యంత పవిత్రమైన మొదటి ఘట్టం బుధవారం ప్రారంభమైన నేపధ్యంలో.. సచివాలయం నుండి మేడారంలో ఉన్న అధికారులతో వాకిటాకీలో మాట్లాడి వివరాలు తెలుసుకోవడం జరిగింది. తొలి రోజు కావడంతో భక్తుల సంఖ్య, సారలమ్మ వార్ల రాక ఏర్పాట్లు, సౌకర్యాల కల్పన, జాతరలో నెలకొన్న పరిస్థితులు గురించి ఆరాతీయడం జరిగింది. ప్రజాప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, సమన్వయంతో పనిచేయాలని సూచించడం జరిగింది. ముఖ్యంగా పోలీసు వ్యవస్థ పటిష్టంగా పనిచేస్తూ, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని, భక్తుల సౌకర్యార్థం తాగునీరు,రవాణా సౌకర్యాలు ఎప్పటికప్పుడు పరీక్షించాలని అధికారును ఆదేశించడం జరిగింది.

## గోపాలమిత్ర నూతన కమిటీ ఎన్నిక





**తల్లాడ, మహా:** మండల పరిధిలో నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కమిటీ అధ్యక్షుడిగా టి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఎన్. బాబురావు, ప్రధాన కార్యదర్శిగా జి. రమేష్, సహాయ కార్యదర్శిగా డి. దాసు, కోశాధికారిగా డి. తిరుపతిరావు, నియమితులయ్యారు. గౌరవ అధ్యక్షులు మరియు సలహాదారులుగా ఆర్. లక్ష్మణరావు ఉన్నారు. గోపాల మిత్రుల సమస్యల పరిష్కారం పాడి రైతులకు మెరుగైన సేవలు అందించడమే కాకుండా గోపాలమిత్రులు అనేక సమస్యలతో సతమాతమవుతున్నారని ఆ అంశాలు తీర్చుట కొరకు నేను ముందుంటానని అధ్యక్షుడిగా ఎన్నికైన టి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**నేలకొండపల్లి, మహా:** తెలంగాణలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో బుధవారం లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ప్రభుత్వం ప్రతీ పేద వాడికి సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. అభాగ్యుల పట్ల సీఎంఆర్ఎఫ్ అండగా ఉంటుందని అన్నారు. అనేక మంది నిరుపేదలకు వైద్యం కోసం ఖర్చు చేస్తుందని అన్నారు. మండలంలో 96 మంది లబ్దిదారులకు రూ.36.77,500 విలువైన చెక్కులను అందించినట్లు తెలిపారు.

# మెరుగైన వైద్య సేవలు అందించండి



**నేలకొండపల్లి, మహా :** ఆసుపత్రి అభివృద్ది పనులను శరవేగంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్.పి.శ్రీజ ఆదేశించారు. మండల కేంద్రం లోని సామాజిక ఆరోగ్య కేంద్రం, చెరువుమాధారం లోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలను బుధవారం తనిఖీ చేశారు. తొలుత రికార్డులను పరిశీలించారు. హస్పిటల్స్ లో జరుగుతున్న అభివృద్ది పనుల పై సంబంధిత అధికారుల ను అడిగి తెలుసుకున్నారు. రూ.15 లక్షలతో పూర్తి చేసిన పనులను ఆమె పరిశీలించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన ' ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రోగుల వద్ద కు వెళ్లి వైద్య సేవలు, గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ని కలియతిరిగారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీలోని సీనియర్ రెసిడెంట్స్ వైద్యుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో విద్యుత్ సమస్య ను తీర్చేందుకు ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. చెరువుమాధారం హస్పిటల్ లో నిర్మిస్తున్న షెడ్ పనులను ఫిబ్రవరి రెండో వారం లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్.కె.రాజశేఖర్ గౌడ్, తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, పీఆర్ ఏఈ ప్రసాద్, వైద్యాధికారులు డాక్టర్ మంగళ, శ్రవణ్ కుమార్ , సర్పంచ్ లు వెంకటలక్ష్మి, అమరగాని ఎల్లయ్య, ఉప సర్పంచ్ మద్దినేని మహేష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. వీధి కుక్కల వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వాటిని నివారించాలని మాలమహానాడు జిల్లా నాయకులు బట్టపోతుల ప్రకాషం ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి దర్గా గా నిర్మాణాలు చేస్తున్నారని ఆఫ్ పార్టీ నాయకులు పసుమర్తి శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. రహదారుల ను ఆక్రమించి వ్యాపారులు ప్రత్యేక దుకాణాల ను ఏర్పాటు, చేసి అద్దెలు వసూలు చేస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేశారు.

# వ్యూహ ప్రతివ్యూహాల్లో ప్రధాన పార్టీలు



**భద్రాద్రి బ్యూరో, మహా:** ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడం సమయం అతి తక్కువగా ఉండడంతో భద్రాద్రి జిల్లా కేంద్రంలో ప్రధాన రాజకీయ పార్టీలు వ్యూహ ప్రతివ్యూహాల్లో లీనమయ్యాయి. ఇది ఇలా ఉంటే ఇల్లందు అశ్వరావుపేట చైర్మన్ల కైవసం చేసుకునేందుకు ప్రముఖ నాయకులు ఆచూతూచి అడుగు వేస్తూ కార్యాచరణకు సిద్ధమయ్యారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు అభ్యర్థుల ఎంపికపై మల్లగుల్లాలు పడుతున్నాయి. రిజర్వేషన్ల ఆధారంగా వార్డుల వారీగా అభ్యర్థుల ఎంపికకు ప్రాథమిక కసరత్తుకు శ్రీకారం చుట్టాయి. ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ ద్వితీయ శ్రేణి నాయకులతో సమాలోచనలు జరపడంతో పాటు ఆశావహుల జాబితాను సిద్ధం చేశారు. ప్రజల్లో పలుకుబడి ఉన్న నాయకులు గెలుపొందే అవకాశాలున్న వారిని ఎంపిక చేసేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ప్రతి వార్డులో తాము పోటీకి సిద్ధంగా ఉన్నామని ముగ్గురు, నలుగురు ఉత్సాహం చూపుతుండటంతో ఎంపిక వ్యవహారం క్లిష్టంగా మారుతోంది. కాస్త కఠినంగా వ్యవహరిస్తే ఎక్కడ పార్టీ వీడుతారనే భయం ప్రధాన పార్టీల నాయకులను వెన్నాడుతోంది. ఇప్పటికే కొన్ని వార్డుల్లో అభ్యర్థులను అనధికారికంగా ఖరారు చేసి ప్రచారం చేసుకోవాలని సూచించారు. మరికొన్ని వార్డుల్లో అభ్యర్థుల ఎంపిక కత్తిమీద సాములా మారింది. ఎక్కడ చూసినా చైర్మన్ బరిలో ఏ పార్టీ తరపున ఎవరు ఉంటారని ప్రజలు చర్చించు కుంటున్నారు. కొత్తగూడెంకు తొలిసారి కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్నడంతో మొదటిసారే పీఠం అధిరోహించి చరి త్రలో నిలిచిపోవాలనే లక్ష్యంతో మూడు ప్రధాన రాజకీయ పార్టీలు ఎత్తులకు పైఎత్తులతో ముందుకు సాగుతున్నాయి. అధికార కాంగ్రెస్లో కార్పొరేటర్ పదవులకు ఆశావహులు అధిక సంఖ్యలో పోటీపడుతున్నారు. టికెట్ కోసం ఎవరికి వారు పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధిక స్థానాలను కాంగ్రెస్ మద్దతుదారులు గెలుచుకున్నప్పటికీ బీఆర్ఎస్ సత్తాచాటడంతో గులాబీ శ్రేణుల్లోనూ ఉత్సాహం నెలకొంది. డివిజన్ల వారీగా ఆశా వహులు అధిక సంఖ్యలో ఉన్నారు. బీజేపీలో సైతం ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఆయా పార్టీలకు సంబంధించిన ఆయా ముఖ్య నేతలు ఆశావహులకు సర్దిచెబుతూనే మెరుగైన అభ్యర్థుల కోసం జల్లెడ పడుతున్నారు. దీంతో కొత్తగూడెం కార్పొరేషన్ తో పాటు ఇల్లందు అశ్వరావుపేట